

రామలింగేశ్వర స్వామి ఆలయంలో హోమం చేస్తున్న వేద పండితులు

## రామలింగేశ్వర ఆలయంలో కార్తీక పూజలు

దంతాలపల్లి, డిసెంబర్ 10 : మండలంలోని పెద్దముప్పారం పార్వతి రామలింగేశ్వర ఆలయంలో కార్తీక మహోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఈ సందర్భంగా శతాధృకృత హోమం నిర్వహించారు. ఆలయ అర్చకులు రమణ శర్మ, పవన్ శర్మ ఆధ్వర్యంలో 15 మంది వేద పండితులతో వేద పారాయణం చేశారు. లోక కల్యాణార్థం సోమవారం ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు అర్చకుడు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు.

## నేడు హెచ్ఎంలకు యూడైస్ ప్లస్‌పై అవగాహన

నెల్లికుదురు, డిసెంబర్ 10 : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సోమవారం మండల కేంద్రంలో యూడైస్ ప్లస్ 2023–24పై అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి గుగులోత్ రాము ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత, కేజీబీవీ, మోడల్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నెల్లికుదురు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యూడైస్ ప్లస్‌పై ఆర్పీతో అవగాహన నిర్వహించనున్నట్లు తెలిపారు. యూడైస్ ప్లస్‌లో ప్రస్తుతం మన పాఠశాలలోని మౌలిక సదుపాయలేంటి..? ఇంకా కావాల్సిన సౌకర్యాలేంటి? తదితర సమాచారంను ఆన్‌లైన్‌లో పొందుపర్చడం ఎలా, విద్యార్థుల, ఉపాధ్యాయుల సమాచారంను ఏవిధంగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలనే వాటిపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అవగాహన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లేక కంప్యూటర్‌పై అవగాహన కలిగిన ఉపాధ్యాయుడు హాజరవ్వాలని తెలిపారు.ఈ సమావేశానికి హాజరయ్యేటప్పుడు 2022–23 విద్యా సంవత్సరం యూడైస్ ప్లస్ డాటా క్యాప్చర్ ఫార్మెట్(డీసీఎఫ్)తో పాటు ట్యాబ్‌లను వెంట తెచ్చుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాల నుంచి ఒక్కరు తప్పని సరిగా సమావేశానికి సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

## బాధిత కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రులు

తొర్రూరు, డిసెంబర్ 10 : ఆపద, బాధలో ఉన్న మిత్రుల కుటుంబాలకు మేము న్నామనే భరోసానిస్తూ ఆర్థిక సహకారం అందించడంలో ఆత్మసంతృప్తి ఉంటుందని హరిపిరాల గ్రామానికి చెందిన టీచర్ రాయిపెల్లి యాకయ్య అన్నారు. 1991లో పదో తరగతి చదువుకున్న మిత్రులు కలిసి ఇలాంటి సహకారం అందిస్తామన్నారు. ఇటీవల అనారోగ్యంతో భర్తను కోల్పోయిన అల్లంకి పద్మ కుటుంబానికి, అనారోగ్యంతో కోట వెంకటేశ్వర్లు తండ్రి మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహకారం అందించనున్నట్లు తెలిపారు. 30 ఏండ్లు కలిసి చదువుకున్న అందరం కూడా కుటుంబ సమేతంగా ఆనందంగా గడపాలని ఆకాంక్షతో అందరం కలిసి కష్టసుఖాలు పంచుకుంటున్నామని తెలిపారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్‌లో కూడా కొనసాగిస్తామన్నారు. ఆర్థిక సహకారం అందించిన వారిలో రాయిపెల్లి యాకయ్య, కోట కనకయ్య, కొదురునూరు వెంకటేశ్వర్లు, దూలం ఎల్లయ్య, గోనే వెంకట్‌రెడ్డి, తోట రామ్మూర్తి, మాశెట్టి సురేష్‌బాబు, బుదారపు రమేశ్, యెన్నం సుధాకర్, కూరపాటి దేవేశ్వర్, దూకుంట్ల శ్రీనివాస్, రాంబాబు, హరిత, ఉష్శశ్రీ, జయమ్మ, రమ, ఉమారాణి ఉన్నారు.

## అయ్యప్పస్వాముల సేవలో ముస్లింలు..

పెద్దవంగర, డిసెంబర్ 10 : మతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వంగా మండల కేంద్రంకు చెందిన ఎండీ లతీఫ్–షాహినా దంపతులు అయ్యప్పస్వాములకు శనివారం రాత్రి భిక్షా, అల్పాహారంను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మతాలు వేరైనా దేవుడు ఒక్కడేనని.. ఆచారాలు మాత్రమే భిన్నంగా ఉంటాయన్నారు. మతాలు వేరైన ఆచారణ సంప్రదాయలు మాత్రమే అన్ని విధాలా వేరుగా ఉంటాయన్నారు. హిందు సంప్రదాయానికి.. ముస్లిం ఆదరణ చూపడం ఎంతో సంతోషంగా ఉందని అయ్యప్ప స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాములు కుమారస్వామి, సంజీవ, రాజశేఖర్, రమేశ్ పాల్గొన్నారు.



అల్పాహారాన్ని అందిస్తున్న ముస్లింలు

# పాలకుర్తి ప్రజలకు రుణపడి ఉంటా

- ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూర్‌లో విజోత్సవ ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్విని

తొర్రూర్, డిసెంబర్ 10 : పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యేగా గెలిచిన మామిడాల యశస్విని రెడ్డి ఆదివారం మొట్టమొదటిసారిగా తొర్రూర్ పట్టణ కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు నర్సూటి గజానంద్, తూనం రోజా ప్రభుదాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో సన్మానించి, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తిలో తనను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించిన పాలకుర్తి ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. నియోజకవర్గంలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డులు ప్రజలకు చెందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, తొర్రూరు, పెద్దవంగర మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, ముదసాని సురేశ్, ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమండ్ల నరేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సోమ రాజశేఖర్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము, కాంగ్రెస్ జిల్లా నాయకులు పెదగాని సోమయ్య, కాందాడి అచ్చిరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, తూనం శ్రావణ్ కుమార్, బాపురెడ్డి, భిక్షం గౌడ్, అశోక్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, యూత్ పట్టణాధ్యక్షుడు మహేశ్, కాంగ్రెస్ నాయకులు రాజేశ్ యాదవ్, మల్లేశం గౌడ్, వెంకన్న యాదవ్, రామ్మూర్తి యాదవ్, తండా రవి, వెంకన్న, సంజీవ, కుమార్ యాదవ్, మధు, నరేశ్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్ఎంఎంఎస్ పరీక్ష



తొర్రూరులో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులతో విద్యాశాఖ అధికారి రామారావు

తొర్రూరు, డిసెంబర్ 10 : ఎన్ఎంఎంఎస్ నేషనల్ మీన్స్ మినిట్స్ కం మెరిట్ కం స్కాలర్‌షిప్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. జిల్లాలోని మొత్తం నాలుగు సెంటర్లలో విద్యార్థులు పరీక్షలు రాశారు. మహబూబాబాద్ పట్టణంలో జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 158 మంది అలాట్‌మెంట్ కాగా, 154 మంది హాజరు కాగా, నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 156 మంది విద్యార్థులు అలాట్‌మెంట్ కాగా, 152 మంది విద్యార్థులు హాజరయ్యారు. తొర్రూరు పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 176 మంది విద్యార్థులు అలాట్‌మెంట్ కాగా, 171 మంది విద్యార్థులు హాజరయ్యారు. సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో 188 మంది విద్యార్థులు అలాట్‌మెంట్ కాగా, 180 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం విద్యార్థులు 678 మందికి గాను 657 మంది హాజరు కాగా, 21 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రామారావు మాట్లాడుతూ ఇలాంటి పరీక్షలతో విద్యార్థులకు కాంపిటేషన్ ఎగ్జామ్‌పై పట్టు పెరుగుతుందన్నారు. వారికి స్కాలర్‌షిప్ వస్తుందని తెలిపారు. వచ్చే పరీక్షలో ప్రతి పాఠశాల నుంచి తప్పనిసరిగా విద్యార్థులను పరీక్షకు హాజరయ్యేట్లు చూడాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. డీఈవో వెంట ఏసీజీఈ మందుల శ్రీరాములు, ఫ్లయింగ్ స్క్వాడ్ సంపత్‌రెడ్డి ఉన్నారు.

## ఎమ్మెల్యే మురళీనాయక్‌కు ఘన స్వాగతం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 10 : ఎమ్మెల్యేగా పదవి ప్రమాణ స్వీకారం చేసి, తొలిసారిగా ఆదివారం పట్టణ కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌కు పట్టణ వాసులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి ఘన స్వాగతం పలికారు. మొదటగా ఎమ్మెల్యే మురళీ నాయక్ పట్టణ కేంద్రంలో ఉన్న ముత్యాలమ్మ తల్లికి పూజలు చేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జ్యోతి రావు పూలే విగ్రహాలకు పూలమాల వేసి, నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ పుర ప్రముఖులు, విద్యావంతులు, వివిధ సంఘాల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఒంటెలతో చిన్నారుల సరదా..

చిన్నగూడూరు, డిసెంబర్10 : ఉపాధి కోసం నెల్లూరి నుంచి ఒంటెలతో కొన్ని కుటుంబాల వారు ఆదివారం మండల కేంద్రానికి తరలి వచ్చారు. ఒంటెలు గ్రామంలో సంచరిస్తుండగా కేరింతలు కొడుతూ గుంపులుగా వాటి వెంట చిన్నారులు గ్రామమంతా కలియ తిరిగారు. ఎడారి ఓడను కనులారా చూసేందుకు పిల్లలతో సహ పెద్ద వారు కూడా ఇండ్లనుంచి వచ్చి చూస్తుండి పోయారు. దీంతో ఆదివారం సెలవు రోజు కావడంతో గ్రామమంతా పిల్లలతో సందడిగా కలిపించింది.



ఒంటెతో సరదాగా చిన్నారులు



బీఆర్ఎస్ నాయకుడి తండ్రి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ రవీందర్‌రావు పరామర్శ

మహబూబాబాద్, డిసెంబర్ 10 : మండలంలోని కంబాలపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కైరంకొండ రాము కుటుంబానికి ఎమ్మెల్సీ విద్యా సంస్థల అధినేత తక్కెళ్లపల్లి రవీందర్‌రావు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కంబాలపల్లి బీఆర్ఎస్ నాయకుడు కైరంకొండ రాము తండ్రి వీరభద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ రవీందర్‌రావు ఆదివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఎమ్మెల్సీ వెంట జిల్లా నాయకులు మంగళంపల్లి కన్న, జెరిపోతుల వెంకన్న, బానోత్ రవికుమార్, ఎడ్ల వేణుమాధవ్, కంబాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మల్సూర్, మహేందర్‌రెడ్డి ఉన్నారు.

## 'మంత్రి వర్గంలో లంబాడీలకు స్థానం కల్పించాలి'

తొర్రూరు, డిసెంబర్ 10 : తెలంగాణ రాష్ట్ర నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రి వర్గంలో లంబాడీలకు స్థానం కల్పించాలని సేవాలాల్ సేన తొర్రూర్ మండల ఇన్‌చార్జి జాటోత్ సురేష్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో 36 లక్షల మంది గిరిజనులు ఉంటే అందులో 30 లక్షల పైబడి లంబాడీలు ఉన్నారన్నారు. లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్న లంబాడీలందరూ కూడా ఏకపక్షంగా ఓట్లు వేయడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందని తెలిపారు. మంత్రివర్గ విస్తరణ చేసి, సముచిత స్థానం కల్పించి మంత్రి వర్గంలో స్థానం కల్పించి మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన జాటోత్ శ్రీనివాస్‌నాయక్, వెంకన్ననాయక్ పాల్గొన్నారు.